

పాలం బోర్ల కేబుల్ వైర్లను దొంగిలించిన

# దొంగకు దేహశుద్ధి

**అనంతరం పోలీసులకు అప్పగింత**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 11**

గిద్దలూరు 'పరిసర గ్రామాల్లోని పంటపొలాల్లో ని బోరు మోటార్ల కేబుల్ వైర్ల దొంగతనాలు ఇటీవల బాగాపెరిగాయి దాంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇలా కేబుల్ వైర్లు దొంగలు కత్తిరించుకెళ్లటంతో పంట పొలాలకు సకాలంలో నీటి తడులు కట్టుకోలేక పంటలు మోడుబారిన సంఘటనలు కోకొల్లాలున్నాయి బోరు మోటారు కేబుల్లో రాగి తీగలుండటం తో దొంగలు రాత్రి వేళల్లో కత్తిరించుకెళ్లి అమ్ముకొంటున్నారు.. ఈ రకం దొంగతనాలు రైతులకు శాపంగా మారింది, ఇటీవల కాలంలో ఈ కేబుల్ దొంగతనాలు విపరీతంగా పెరిగాయి. దొంగలను పట్టుకునేందుకు రైతులు చేసే ప్రయత్నాలు ఫలించటం లేదు, దొంగలు ఈ దొంగతనాలను రైతులను ఏమార్చి చేస్తూ... కేబుల్ తో పలాయనం చిత్త గిస్తున్నారు దొంగలు కానీ శనివారం నాటి రాత్రి గిద్దలూరు మండలం, వెంగలరెడ్డి పల్లె గ్రామ పొలాల్లో బోర్ల కేబుల్ వైర్లను దొంగలిస్తున్న దొంగను రైతులు మాటు వేసి పట్టుకుని దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । నెల్లూరు

వేణుగోపాల స్వామి దేవాలయంలో

# శ్రావణ మాస పూజలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 11**

శ్రావణమాసం సందర్భంగా ఏడవ రోజైన ఆదివారం పారాయణ కార్యక్రమం భట్టిప్రోలు గ్రామములోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో స్వామి సన్నిధిలో కొలువైయున్న రాజ్యలక్ష్మి అమ్మ చెంత నిర్వహించడం జరిగిందని అరుణ కుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొల్లూరు వెంకట నాగార్జున-ధర్మపత్ని అనూష దంపతులచే పూజా కార్యక్రమం జరిగిందని కార్యక్రమ నిర్వాహకురాలు,శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి అరుణకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దేవాలయాల్లో విగ్రహాలు రాతితో తయారై ఉంటాయని ఇక్కడ అమ్మ విగ్రహం చాలా అద్భుతమైనదన్నారు.అమ్మ యోగము లో వాయువులు పద్మాసనమేసుకుని ఉంటుందన్నారు. ఈ దేవాలయాన్ని బిలాకాశము అంటారు. ఈ కార్యక్రమంలో మాటూరు గృహలక్ష్మి,మద్దుల నళిని, బూర్లె ధనలక్ష్మి, యండూరి సూర్యప్రభ, కాళంగి హేమలత,దర్శి శశికళ, దాసరి మనోజ మరియు తూనుగుంట్ల కన్యాకుమారి, కోట యశోదాదేవి మరియు సభ్యులు భక్తులు పాల్గొన్నారు. మానేపల్లి వాగేష్ కుమార్,ఆలయ అర్చకులు అగ్నిహోత్రం నరసింహ శ్రీనివాసు తదితర భక్తులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేయొద్దు చేసే వారిని

# ప్రోత్సహించవద్దు

**తాత్కాలిక ఆనందం కోసం ర్యాగింగ్ కు పాల్పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు**


**విద్యార్థులందరూ స్నేహభావంతో వుంటు ఐక్యమత్యంగా మెలగాలి**

**నూతన చట్టాల ప్రకారం ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం**

**యాంటీ ర్యాగింగ్ కమిటీలు సమర్ధవంతంగా వ్యవహరించాలి -జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 11**

విద్యార్థులందరు ఐకమత్యంతో మెలిగి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ర్యాగింగ్ అనే మహమ్మారిని విద్యాలయాలనుండి తరిమికొట్టాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పిలుపునిచ్చారు. నూతన విద్య సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో జిల్లాలోని విద్యాసంస్థలలో ర్యాగింగ్ అరికట్టుట కొరకు విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలకు జిల్లా పోలీసు అధికారులకు ఎస్పీ ఆదివారం పలు సూచనలు చేసినారు. ఎస్పీ మాట్లాడుతూ విద్యాలయాలు అనేవి విద్యార్థులకు విద్య బుద్ధులు నేర్పి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతాయన్నారు. విద్యను అభ్యసించే విద్యార్థులు సీనియర్లు జూనియర్లు అనే భేదాలు చూపకుండా స్నేహభావంతో మెలగాలన్నారు. ఒకచోట చదువుకునే విద్యార్థులు జూనియర్ అయినా సీనియర్ అయినా స్నేహభావంతో మెలిగితే భవిష్యత్తులో ఒకరికొకరు సాయం చేసుకోగలరన్నారు. విద్యార్థి దశలో ర్యా



గింగ్ కు పాల్పడి ఏదైనా కేసు నమోదు అయితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. నూతన చట్టాల ప్రకారం ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కసారి ర్యాగింగ్ కేసు నమోదైతే ఆ విద్యార్థి జీవితం అంధకారంగా మారుతుందన్నారు. ర్యాగింగ్ చేసిన, చేయటానికి సహకరించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలన్నారు. యాంటీ ర్యాగింగ్ కమిటీలు సమర్ధవంతంగా పనిచేసేవిధంగా కళాశాల యాజమాన్యలు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా స్థానిక పోలీస్ అధికారులకు తెలపాలన్నారు. ర్యాగింగ్ అనేది ఒక వికృత చేష్ట, దానిని ప్రారంభంలోనే తుంచి వేయాలన్నారు. స్థానిక పోలీస్ అధికారులు కూడా యాంటీ ర్యాగింగ్ కమిటీలో సభ్యులుగా ఉండాలన్నారు. కళాశాలలోని విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.



# పొదిలిలో రోడ్ల సొగసు చూడతరమా..!

**చెరువులను మరిపిస్తున్న రహదారులు**

**అవస్థలు పడుతున్న ప్రజలు -పట్టించుకోని అధికారులు**

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 11**

పొదిలి పట్టణంలో రోడ్లు ప్రజలకు నరకాన్ని చూపిస్తున్నాయి కొద్దిపాటి వర్షం కురిసి నా, రహదారులు నీటితో నిండి చెరువులను మరిపిస్తున్నాయి దీంతో పట్టణంలో ప్రజలు నడిచేందుకు అవస్థలు పడాల్సి వస్తుంది పట్టణంలో నీ మండల పరిషత్ కార్యాలయం వద్ద గల ప్రధాన రోడ్డు మీద నడిచేందుకు ప్రజలు బెంబేలెత్తుతున్నారు అదేవిధంగా చిన్న బస్టాండు ప్రాంతంలోని ఒంగోలుకు వెళ్లే రహదారి పరిస్థితి కూడా అధ్వానంగా తయారైంది అంతేగాక పట్టణంలోని పలు వీధులకు వెళ్లే రోడ్లు కూడా చిన్నపాటి చెరువుల తయారవుతుండటంతో ప్రజలు ఆయా రోడ్ల గుండా నడిచేందుకు, వాహనదారులు తమ వాహనాల తో వెళ్లేందుకు జంకాల్సి వస్తుంది పొదిలిలో రోడ్ల పరిస్థితి అంత అద్వానంగా తయారైనప్పటికీ, సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి కనీసం ప్రజాప్రతినిధులు కూడా పొదిలి లో నీ రోడ్ల గురించి పట్టించుకోకపోవడమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి పొదిలి పట్టణంలోని రోడ్ల పరిస్థితిని చక్కదిద్దాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



# గొర్రెలు, మేకల పెంపక దారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -ఎమ్మెల్యే కొండయ్య

**చీరాల, ఆగస్టు 11,పెన్ పవర్**

గొర్రెలు, మేకల పెంపక దారుల సంఘం అనే కాకుండా, వృత్తి దారుల సంఘాలన్నింటి సంక్షేమానికి, ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలందరికి సమ న్యాయం చేసేందుకు, సీఎం. చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య స్పష్టం చేశారు. చీరాల అంబేద్కర్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ గొ ర్రెలు, మేకల పెంపకదారుల సంఘం జిల్లా ప్రథమ మహాసభ లకు, ముఖ్య అతిథిగా ఎమ్మె ల్యే కొండయ్య హాజరై, మహాసభలను ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, లక్షల రూపాయ లతో గొర్రెలు, మేకలు కొనుగో లు చేసే పెంపకం దారులు, వా టికి ఇన్సూరెన్స్ చేయిస్తే, ప్రకృ తి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ఇన్సూరెన్స్ పెంపకం దారులకు ఆసరాగా నిలుస్తుం దని సూచించారు. తొలుత








అం బేద్కర్ భవన్ ఆవరణలోని, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించిన అనంతరం, సభను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుపతిరావు, జిల్లా నాయకులు గంగయ్య , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. గంగయ్య, ఎం. వసంత రావు, ఎన్.బాబురావు, సంఘ నాయకులు, టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

